
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
ఆదివారం 7 జనవరి 2024











ఆంధ్రజ్యోతి ABN

నేడు ముగ్గుల పోటీలు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా నారీమణుల కోసం ఎప్పటిలాగే ముత్యాల ముగ్గుల పోటీలకు వేదిక సిద్ధమైంది. 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' సారథ్యంలో పెదతాడేపల్లిలోని లోటస్ హైస్కూల్ ఫౌండర్, చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ సౌజన్యంతో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి లోటస్ హైస్కూల్ మైదానంలో ముగ్గుల పోటీలు జరుగుతాయి. న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేసి మొదటి బహుమతి రూ.6వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేలు చొప్పున నగదుతోపాటు కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు.


ఆచంటలో సభావేదిక ఏర్పాట్లు

రా.. కదలి రా..

నేడు ఆచంటలో చంద్రబాబు బహిరంగ సభ

- సన్నాహాలు పూర్తి చేసిన జిల్లా తెలుగుదేశం నేతలు
- లక్ష మందికి పైగా పార్టీ శ్రేణులు విచ్చేస్తారని అంచనా
- ఇక్కడ నుంచి ఎన్నికల శంఖారావం

అందరిచూపు ఆచంట వైపే..

ఆచంట : ఆచంటలో ఆదివారం జరిగే చంద్రబాబునాయుడు బహిరగ సభ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సభావేదిక ప్రాంగణం అంతా టీడీపీ, జనసేన జెండాలు, ఫ్లెక్సీలతో పసుపుమయగా మారింది. రా కదలి రా.. అనే నినాదంతో ఏర్పాట్లు చేసిన సభకు కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చేవిధంగా ఇప్పటికే ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు ఏర్పాట్లు చేశారు. హెలీప్యాడ్ ప్రాంతం నుంచి సభావేదిక ఉన్న రోడ్డుకు ఇరువైపులా టీడీపీ, జనసేన జెండాలను అలంకరించారు. దీంతో అందరిచూపు ఆచంట సభ వైపే ఉంది. నరసాపురం డీఎస్పీ కె.రవిమనోహరాచారి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభా వేదికకు దగ్గరలోనే వాహనాలకు సుమారు నాలుగు పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.


భీమవరంలో మాట్లాడుతున్న తోట సీతారామలక్ష్మి


ఆచంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల, మాజీ మంత్రి పితాని

(భీమవరం- ఆంధ్రజ్యోతి) : జిల్లాలో తెలుగుదేశం ఎన్నికల శంఖారావం పూరిస్తోంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆదివారం జిల్లాకు విచ్చేస్తున్నారు. ఆచంటలో నిర్వహించే భారీ బహిరంగలో పాల్గొంటారు. పార్టీ శ్రేణులకు సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం చేయనున్నారు. తెలుగుదేశం ఆవశ్యకతను ప్రజలకు వివరించనున్నారు. ఇప్పటికే టీడీపీ-జనసేన పొత్తుతో జిల్లాలో ఇరుపార్టీల కేడర్ జోష్ మీద ఉంది. చంద్రబాబు రాకతో అది మరింత రెట్టింపుకానుంది. మధ్యాహ్నం మూడు గంటలకు సభ ప్రారంభం కానుంది. అంతకు ముందే జిల్లా నలుమూలలనుంచి వేలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యేలా కసరత్తు పూర్తిచేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది సభకు తరలి వెళ్లనున్నారు. ఆచంట నుంచి వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేలా ప్రణాళిక రచించారు. ఎన్నికల సభగానే చంద్రబాబు పర్యటనను జిల్లా తెలుగుదేశం భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గ ఇన్‌చార్జిలంతా గడిచిన వారం రోజులనుంచి సభ కోసం ముమ్మర ప్రయత్నాలు చేశారు. బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలతో ర్యాలీగా సభకు తరలి వెళ్లనున్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నర్సాపురం. ఉండి, ఆచంట నియోజకవర్గాలనుంచి వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు సభకు హాజరయ్యేలా కృషి చేశారు.

షెడ్యూల్ ఇలా..

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మధ్యాహ్నం మూడు గంటలకు ఆచంటలో హెలీప్యాడ్ ప్రాంతానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి 3.50 గంటలకు సభా స్థలానికి వస్తారు. 4 నుంచి 6 గంటల వరకు బహిరంగ సభ జరుగుతుంది. మళ్లీ తిరుగు ప్రయాణం సాయంత్రం 6.30 గంటలకు హెలీప్యాడ్ ప్రాంతానికి చేరుకుని 8 గంటలకు రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.

చంద్రబాబు సభకు తరలిరావాలి

ఆచంట/పాలకొల్లు టౌన్/భీమవరం అర్బన్/ఉండి/తణుకు /తాడేపల్లిగూడెం అర్బన్ : ఆచంటలో ఆదివారం టీడీపీ అధినేత చంద్రబాబు వస్తున్న రా.. కదలి రా బహిరంగ సభకు తరలిరావాలని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి లక్ష మందికిపైగానే జనం వచ్చేలా భారీఎత్తున ఏర్పాట్లు చేశామని మాజీ మంత్రి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం సభాస్థలి వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి అభిమానులు, ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, యువత, దళితు లు, బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున రాబోతున్నారన్నారు. రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులతోపాటు ఏడు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎమ్మెల్యేలు కూడా విచ్చేస్తున్నారన్నారు. ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ త్వరలోనే టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందన్నారు. టూర్ కో-ఆర్డినేటర్ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ లక్షల కోట్ల రూపాయలు జగన్ అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సర్వ నాశనం చేశాడన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ తిరుగుబాటు ప్రా రంభించారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరమన్నారు.

- పాలకొల్లులోని విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేఎస్ జవహర్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ టీడీపీ, జనసేన శ్రేణులు, ప్రజలు వేలాది సంఖ్యలో సభకు తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్నారు. జగన్ పాలనపై అన్నివర్గాల ప్రజలు విసుగెత్తి అసహనంతో ఉన్నారన్నారు. రాష్ట్ర రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. సుభాష్‌చంద్రబోస్, పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.
- భీమవరంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి భారీసంఖ్యలో మోటారు బైకులు, కారులు, ఆటోలు, బస్సులలో తరలి వెళ్లనున్నారని వివరించారు. రాయలం కేఎస్ఆర్ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడమే ధ్యేయంగా సభ జరుగుతుందన్నారు .టీడీపీ గౌడ సాధికార సంఘం నాయకులు వీరమల్లు సూరిబాబు, నాయకులు పాల్గొన్నారు.
- ఉండి టీడీపీ కార్యాలయం వద్ద విలేకరులతో ఎమ్మెల్యే మంతెన రామరాజు, జనసేన ఇన్‌చార్జి జత్తుగ నాగరాజు మాట్లాడుతూ 'రా కదలి రా' సభకు టీడీపీ, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.
- తణుకు టీడీపీ పట్టణ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పచ్చని పశ్చిమ గోదావరి జిల్లాలను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. నియోజకవర్గం నుంచి 15 వేల మంది సభకు తరలివెళ్లే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. నాయకులు కలగర వెంకటకృష్ణ, బసవా రామకృష్ణ, ఒమ్మి రాంబాబు, తమరాపు వల్లపరావు, గోపిశెట్టి రామకృష్ణ, గుబ్బల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.
- తాడేపల్లిగూడెం పార్టీ కార్యాలయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ సభాప్రాంగణానికి తాడేపల్లిగూడెం నుంచి భారీ ర్యాలీగా వెళతామన్నారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కిలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఉండిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంతెన, జనసేన నేత నాగరాజు


తాడేపల్లిగూడెం, పాలకొల్లులో మాట్లాడుతున్న వలవల బాబ్జి, ఎమ్మెల్యే నిమ్మల, మాజీ మంత్రి జవహర్

సభావేదికను పరిశీలించిన నాయకులు



ఆచంట, జనవరి 6 : ఆచంటలో జరిగే భారీ బహిరంగ సభా వేదికను పలు టీడీపీ నేతలు పరిశీలించారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, మాజీ మంత్రులు గన్ని వీరాంజనేయులు,పీతల సుజాత, రాష్ట్ర నాయకులు యర్రా వేణుగోపాల్, కుడిపూడి సత్తిబాబు, పొత్తూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.


సభా ప్రాంగణంలో టీడీపీ జెండాలు

ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి

» జిల్లా కలెక్టర్ ప్రశాంతి


బొండాడ సచివాలయంలో రికార్డులను పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

కాళ్ళ, జనవరి 6 : ఓటర్ల నమోదు, తొలగింపు జాబితా పారదర్శకంగా ఉండాలని, భారత ఎన్నికల కమిషన్ సూచనలు మేరకు మార్పులు, అభ్యంతరాలను త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం బొండాడ గ్రామ సచివాలయంలో ఫొటోస్ సిమిలర్ ఎంట్రీస్ (పీఎస్ఈ), డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ (డీఎస్ఈ) తొలగింపుల ప్రక్రియను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు 9 తేదీ నుంచి అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. ఈ విషయమై ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులు వారి నియోజకవర్గ మండల కేంద్రంలో గుర్తింపు పొందిన రాజకీయపక్షాలతో సమావేశాలు నిర్వహించి, ఆ వారంలో నమోదైన, తొలగించబడిన, మార్పులు చేసినటువంటి వివరాలు తగిన రసీదు పొంది అందించాలన్నారు. ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అనేది పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రతి పోలింగ్ కేంద్రాల లోకేషన్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ టీఏ కృష్ణారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బీఎల్‌వోలు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తాడు లాగుడు పోటీలో ఎస్పీ మేరీ ప్రశాంతి, ఐజీ అశోక్‌కుమార్

క్రీడలతో ఆరోగ్యం : ఐజీ అశోక్ కుమార్

ఏలూరు క్రైం, జనవరి 6 : క్రీడలతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తుందని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ.అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరు జిల్లా స్పోర్ట్స్ మీట్ ముగింపు శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన తొలుత పిస్టల్ పేల్చి రిలే పరుగు పందెం ప్రారంభించారు. ఎప్పుడూ విధి నిర్వహణలో ఉండే సిబ్బంది క్రీడాపోటీలతో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారన్నారు. ప్రజలకు అత్యవసర సమస్య ఉంటే వెంటనే వారికి గుర్తువచ్చేది పోలీసులేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎస్పీ డి.మేరీప్రశాంతి మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ పెంపొందుతుందన్నారు. జిల్లాలో నాలుగు సబ్‌డివిజన్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఐజీ అశోక్‌కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ మేరీప్రశాంతి రెండు జట్లుగా తాడు లాగుడు పోటీతో క్రీడాకారులను ఉత్సాహపరిచారు. విజేతలకు పతకాలు అందించారు. ఎస్‌ఈబీ ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, ఏఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, ఏఆర్ ఏఎస్పీ ఎస్ఎస్ శేఖర్, ఏఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్, ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, డిటీసీ డీఎస్పీ కె.ప్రభాకరరావు అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లు సిద్ధం చేయండి : జేసీ


మాట్లాడుతున్న జేసీ రామ్‌సుందర్‌రెడ్డి

భీమవరం, జనవరి 6 : రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ బాక్స్‌ల కోసం స్ట్రాంగు రూమ్‌లు సిద్ధం చేయాలని అధికారులను జేసీ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలో ఐదు చోట్ల ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లు సిద్ధం చేయడంపై శనివారం కలెక్టరేట్ స్పందన సమావేశం మందిరంలో జిల్లా లెవెల్ కమిటీ, సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ భద్రపర చుటకు ఐదు స్ట్రాంగు రూమ్‌లు ఈ నెలాఖరుకు సిద్ధం చేయాలన్నారు. భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, పెనుగొండ మండలాల ట్రెజరీ కార్యాలయాల్లో వున్న స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న మెటీరియల్ వేరేచోట భద్రపరిచి వాటిలో సిద్ధం చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో బాక్సులు పెట్టాలన్నా, తియ్యాలన్నా డిజిటలైజేషన్ పద్ధతిలో ఉండాలని, సీఎఫ్ ఎంఎస్ ద్వారా మనం బిల్లులు ఎలా ప్రజెంట్ చేస్తున్నామో అదే పద్ధతిలో ఉండాలన్నారు. ఆయా రూమ్‌లను ఒకసారి సూపర్‌చెక్ చేసుకోవాలని చిన్నచిన్న మరమ్మతులు ఉంటే సరి చేసుకుని సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఏఎస్పీ వి.భీమారావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి ఎ.గణేష్, జిల్లా రిజిస్ట్రారు అధికారి ఆర్. సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితర అధికారులు ఉన్నారు.

త్వరలో కొత్త బస్సులు కేటాయిస్తాం

» ఆర్టీసీ జోనల్ చైర్మన్, బోర్డు డైరెక్టర్ మహేశ్

నరసాపురం, జనవరి 6: త్వరలో అన్ని డిపోలకు కొత్త బస్సుల్ని కేటాయిస్తామని ఆర్టీసీ జోనల్ చైర్మన్, బోర్డు డైరెక్టర్ పెన్మింటి మహేశ్ తెలిపారు. శనివారం నరసాపురం డిపోను సందర్శించారు. డిపో ఆదాయం, ప్రయాణికుల సంఖ్య, సర్వీసులపై ఆరా తీశారు. డిపో ప్రాంగణం శుభ్రంగా ఉండడంపై కితాబు ఇచ్చారు. అనంతరం ఆయన కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థను లాభాల బాట పట్టించేందుకు కార్మికులంతా సమష్టిగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు పలు సమస్యల్ని విన్నవించారు. ఆర్ఎం వీరయ్య చౌదరి, డీఎం సత్యనారాయణమూర్తి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వర్మ, సిబ్బంది ఉన్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు

ఆకివీడు, జనవరి 6: పెద్దింట్లమ్మ, వనువులమ్మ దేవస్థానాల్లో హుండీల ఆదాయాన్ని శనివారం లెక్కించగా రూ.2,05,445 వచ్చినట్లు దేవస్థానాల మేనేజర్ సాగి రంగరాజు తెలిపారు. పెద్దింట్లమ్మ దేవస్థానంలో రూ.1,52,926, వనువులమ్మ దేవస్థానంలో రూ.52,519 వచ్చాయన్నారు. కార్యక్రమంలో శృంగవృక్షం ఈవో నరశింహరాజు, ఆకివీడు పెద్దింట్లమ్మ దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, డైరెక్టర్ కుంకట్ల చంద్రావతి, అర్చకుడు పవన్ పాల్గొన్నారు.

శాడిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శంఖారావం

నరసాపురం, జనవరి 6: ముఖ్యమంత్రి జగన్ శాడిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ, జనసేనలు చేపట్టిన శంఖారావానికి అన్నివర్గాల ప్రజలు సంఘీభావం పలకాలని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి కోరారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు టీడీపీ అభ్యర్థుల్ని ప్రకటించలేదన్నారు. పొత్తులో భాగంగా టీడీపీ, జనసేనల అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలో ఒకేసారి అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, డాక్టర్ రాజ్యలక్ష్మి, గుత్తల సాయి, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవి, డాక్టర్ రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

‘మోదీ పాలనలో క్రైస్తవులకు రక్షణ లేదు’

నరసాపురం టౌన్, జనవరి 6: ప్రధాన మంత్రి మోదీ పాలనలో క్రైస్తవులు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని దళిత జాతీయ నాయకులు, సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు అన్నారు. ఏపీ బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని లూథరన్ చర్చి ప్రాంగణంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మణిపూర్‌లోని క్రైస్తవులపై దాడులు, అత్యాచారాలు జరిగినా ప్రధాని ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ ప్రశ్నించారు.

పంచాయతీ స్థలం ఆక్రమణకు యత్నాలు

వీరవాసరం, జనవరి 6: అండలూరు పంచాయతీ పరిధిలో చెరువును చేర్చిఉన్న పంచాయతీ స్థలం ఆక్రమణలకు గురవుతున్నది. ఈ స్థలంలో పంచాయతీ షాపింగ్ కాంప్లెక్సు నిర్మించాలని తీర్మానం చేసింది. కాంప్లెక్సు నిర్మాణానికి నిధులు లేకపోటంతో ఈ ప్రతిపాదన మరుగున పడింది. పంచాయతీకి చెందిన స్థలాల్లో గతంలో పలు ఆక్రమణలు ఉండటంతో గ్రామానికి చెందిన కేతా నరేష్ అనే యువకుడు అధికారులకు ఫిర్యాదు చేయటంతో తొలగించి వేశారు. ఇప్పుడు తిరిగి ఆ స్థలం పై ఆక్రమణదారుల కన్ను పడింది. శుక్రవారం రాత్రి ఆ స్థలంలో బడ్డీ కొట్టును తీసుకు వచ్చి పెట్టారు. అలాగే మాంసం దుకాణం, టీకొట్లు నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లు చేశారు.

టీడీపీ, జనసేన కరపత్రాల పంపిణీ

వీరవాసరం, జనవరి 6: రాయకుదురు గ్రామంలో శనివారం టీడీపీ, జనసేన కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ, జనసేన కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి కార్యాచరణ పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన గ్రామ కమిటీల అధ్యక్షులు కడలి వాసు, తోట విజయకుమార్, జడ్డు నానాజీ, ముఖమట్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వీఆర్‌వో సీతారామ్‌కు సతీవియోగం



ఆచంట, జనవరి 6: ఆచంట వీఆర్‌వో ఆచంట సీతారామ్ భార్య లక్ష్మీ (55)అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈమె మృతి పట్ల రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌వోలు సంతాపం వ్యక్తం చేశారు.

రేపు అంగన్‌వాడీలు విధులకు హాజరుకావాలి



వాణి విజయ రత్నం

ఆకివీడు, జనవరి 6: ఆకివీడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు ఈ నెల 8న తమ విధులకు హాజరుకావాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వి.వాణీ విజయరత్నం అన్నారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన గడువులోపు విధులకు హాజరు కాని వారిపై ప్రభుత్వం తీసుకొనే చర్యలకు బాధ్యులు అగుదురన్నారు.



తణుకులో తలపై కుర్చీలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల వినూత్న నిరసన

ఆకివీడు/నరసాపురం/వీరవాసరం/పాలకోడేరు/పెనుగొండ/మొగల్తూరు/తణుకు, జనవరి 6: ఆకివీడు గాంధీజీ సెంటర్‌లో అంగన్‌వాడీలు కళ్ళకు నలుపు రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కె.తవిటినాయుడు, అంగన్‌వాడీలు పైడేశ్వరి, కృష్ణవేణి, బేబీరాణి, ఇరానీదేవి, కనకదుర్గ, సీతాదేవి, భాను, అమ్మాజీ, కృష్ణకుమారి పాల్గొన్నారు. నరసాపురంలోని అంబేద్కర్ సెంటర్‌లో చేపట్టిన దీక్షా శిబిరాన్ని సీఐటీయూ నాయకులు ఎం.త్రిమూర్తులు సందర్శించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపడుతున్న మునిసిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ దీక్షా శిబిరాన్ని సందర్శించారు. వీరవాసరం బస్టాండ్ సెంటర్‌లో దీక్షా శిబిరం వద్ద ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. పాలకోడేరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. మొగల్తూరు ముత్యాలమ్మ గుడి సెంటర్‌లో నిరసన దీక్షా శిబిరం వద్ద ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. పెనుగొండలో సమ్మె కొనసాగుతున్నది. తణుకులో అంగన్‌వాడీలు కుర్చీలు తలపై పెట్టుకుని నిరసన తెలిపారు. తమ జోలికి వస్తే జగన్ కుర్చీ తిరగబడుతుందని అన్నారు.

సాంబమూర్తి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలి

భీమవరం రూరల్, జనవరి 6 : భూపోరాట యోధుడు నాగిడి సాంబమూర్తి పోరాట స్ఫూర్తితో వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్న శక్తులపై పోరాడాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పిలుపునిచ్చారు. తీర ప్రాంత భూపోరాట యోధుడు నాగిడి సాంబమూర్తి కాంస్య విగ్రహావిష్కరణ శనివారం నాగిడిపాలెంలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ తాను విద్యార్థి ఉద్యమాల్లో ఉన్న రోజుల్లో భూపోరాట యోధునిగా నాగిడి సాంబమూర్తి పరిచయమని ఆయన పోరాట స్ఫూర్తి తమకు మార్గదర్శకమని అన్నారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



సాంబమూర్తి విగ్రహావిష్కరణలో సీపీఐ నారాయణ, మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే గ్రంధి, ఎమ్మెల్సీ రవీంద్ర



తణుకులో బైఠాయించిన కార్మికులు

మునిసిపల్ కార్మికుల ఆందోళన

భీమవరం టౌన్, జనవరి 6 : మునిసిపల్ కార్మికులు శనివారం మున్సిపల్ ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి కిలారు మల్లేశ్వరరావు, జిల్లా నాయకులు చెల్లబోయిన రంగారావు, కార్యదర్శి వాసుదేవరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల మొండి వైఖరి విరమించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

తణుకు: తణుకులో మునిసిపల్ కార్యాలయం ముందు కార్మికులు బైఠాయించి ప్రజల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు ప్రతాప్, నాగరాజు, కామన మునిస్వామి, అజయకుమారి, రంగారావును పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం పోలీసులు నాయకులను విడిచిపెట్టారు.

రైతు భరోసా కేంద్రం పరిశీలన

ఆచంట, జనవరి 6: ఆచంటలోని రైతు భరోసా కేంద్రం అలాగే లీలా మోహన్ ట్రేడర్స్ రైస్ మిల్‌ను నరసాపురం ఆర్‌డీవో అత్యుత అంబరిష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచులు కొరత లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌వీ సుబ్రహ్మణ్యం, ఏఈవోబి నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పెనుగొండ, జనవరి 6: ఇలపర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న 2వ విడత ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ దండు పద్మావతి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పలివెల శ్రీను, పులిదిండి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ వేండ్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వడలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

పిప్పరలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు



బాధితుల వద్దకు వస్తున్న ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని

గణపవరం, జనవరి 6: పిప్పర ఆర్ అండ్ బీ పోరంబోకులో కొన్నేళ్ళ క్రితం ఏర్పాటైన షాపులను తొలగించేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. కోర్టు ఆదేశాలు ఉండటంతో సోమవారం ఆక్రమణలు తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఏలూరుజిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు షాపుల బాధితులను కలిశారు. సమస్యను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళతానని బాధితులకు హామీ ఇచ్చారు. కనీసం నెల రోజులైనా గడువు ఇవ్వాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి మంచిరోజులు : జేడీ శీలం

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో జిల్లా మైనార్టీ, దళిత, వెనుకబడిన తరగతుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తామన్నారు. షర్మిల పార్టీలోకి రావడం మరింత ఊపునిచ్చిందన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఎంపీటీసీల ఆగ్రహం

ఇరగవరం, జనవరి 6 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సమావేశానికి అన్ని శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా అధికారులకు నివేదిక పంపాలని వారు ఎంపీడీవో శ్రీనివాస్‌ను కోరారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెనుమెత్స సుబ్బరాజు, అగ్రికల్చరల్ చైర్మన్ ఎన్. కృష్ణవేణి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. అనంతరం ఒప్పందంలో భాగంగా రేలంగి ఎంపీటీసీ చీలి మెంటరాజు మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన ఎంపీటీసీగా కొనసాగనున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

నారాయణుడికి హయగ్రీవ అలంకరణ



పాలకొల్లు టౌన్, జనవరి 6: పాలకొల్లు చిన్నగోపురంలోని శ్రీఅష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు హయగ్రీవస్వామి అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం నిర్వహించారు.

వెండి వడ్డాణం బహూకరణ



భీమవరం టౌన్, జనవరి 6 : హౌసింగ్ బోర్డు కాలనీలోని పద్మావతి వెంకటేశ్వరస్వామి మందిరంలో అమ్మవారికి కుక్కల మధుసూధనరావు మాధవి దంపతులు రూ.30 వేల విలువ కలిగిన వెండి (బంగారుపూత) వడ్డాణాలు శనివారంనాడు బహూకరించారు. తదుపరి శాశ్వత నిత్య పూజకు సుబ్బరాజు దంపతులు సమర్పణ చేశారు.

గోదాదేవికి సారె

మొగల్తూరు, జనవరి 6: ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం గోదాదేవికి ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు సారె ఇచ్చారు. గ్రామంలో సుమారు 60రకాల పిండివంటలు, పండ్లను బాజాబజంత్రీలతో ఊరేగించారు. మొగల్తూరులోని పురాతన రుక్మిణీ సత్యభామా సమేత శ్రీరాజగోపాలస్వామి ఆలయంలో గల గోదాదేవికి సారె సమర్పించారు.

ఆస్పత్రులను రిజిస్టర్ చేయించుకోవాలి

భీమవరం, జనవరి 6 : జిల్లాలోని అన్ని హాస్పటల్ క్లినిక్స్, నర్సింగ్ హోమ్స్, ల్యాబ్స్‌ను ఈనెల 31లోగా రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.మహేశ్వరరావు తెలిపారు. రిజిస్టర్ చేయించుకొననివారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అలరించిన పంచరత్న కీర్తనల ఆలాపన

భీమవరం టౌన్, జనవరి 6 : త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక సంగీత విద్వాంసులతో పంచరత్న కీర్తనలు ఆలపించారు. స్థానిక శ్రీరామ భక్త సంకీర్తన సమితి ఆధ్వర్యంలో వింజరపు రామకృష్ణ శిష్య బృందం 16 మంది ఈ కీర్తనల్లో పాల్గొన్నారు. వీరందరినీ మ్యూజిక్ అకాడమీ సభ్యులు సత్కరించారు.

ముఖ్య కూడళ్ళలో చెత్తవేస్తే జరిమానా: ఆర్డీ

భీమవరం టౌన్, జనవరి 6 :పట్టణంలో ముఖ్య కూడళ్ళలో ఎవరైనా చెత్తను బయట వేస్తే అటువంటి వారికి జరిమానా విధించాలని మునిసిపల్ రీజనల్ డైరెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. శనివారంనాడు పట్టణంలో పారిశుధ్య పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్న కారణంగా వార్డులలో శానిటేషన్ యథావిధిగా జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

నేటి సాయంత్రం నీటి సరఫరా బంద్

మరమ్మతుల నేపథ్యంలో శ్రీరాంపురం, ఏఎస్‌ఆర్ నగర్, బ్యాంకు కాలనీ, గునుపూడి రిజర్వాయర్ల పరిధిలోనిపట్టణ ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం మంచినీటి సరఫరా ఉండదని మునిసిపల్ కమిషనర్ శ్యామల తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: నవాబుపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (35) మృతి చెందాడు. వివరాలివి. స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి పట్టాలు దాటుతుండగా విశాఖవైపు వెళ్తున్న రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నీలంరంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించాడని జీఆర్‌పీ ఎస్‌ఐ జి.శ్రీహరిబాబు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని కోరారు.

అంటుకట్టే పద్ధతిపై శిక్షణ

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 6: డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీ ఆవరణలో జీడిమామిడి తోటల పెంపకంలో అంటుకట్టే పద్ధతిపై శనివారం శిక్షణ నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ మాధవి, కీటకశాస్త్ర ప్రొఫెసర్ ఎన్ ఇమ్మానుయేల్, ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఎం. కల్పన పాల్గొన్నారు.

‘దళితజాతిని దగా చేసిన సీఎం జగన్’

యలమంచిలి, జనవరి 6: దళితుల సంక్షేమపథకాలను రద్దుచేసి సీఎం జగన్ దళితజాతిని మోసగించాడని నేరేడుమిల్లి గ్రామంలో టీడీపీ, జనసేన నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితవాడల్లో కుంటుబడిన అభివృద్ధిని వివరించారు.



శ్రీవారి ఆలయంలో లక్ష దీపార్చన

భీమవరంటౌన్, జనవరి 6: ధనుర్మాసం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారంనాడు రాత్రి లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ ఈవోఆర్ గంగా శ్రీదేవి పూజలు చేసి ప్రారంభించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెనుగొండ, జనవరి 6: 48 సంవత్సరాల తరువాత ఆనాటి పదవ తరగతి బాల్య మిత్రులు తాము చదువుకున్న సిద్ధాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కలుసుకున్నారు. ఈ అపూర్వ కలయికకు బాల్య మిత్రులు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర సుదూర ప్రాంతాల నుంచి వచ్చి సిద్ధాంతం పాఠశాలంతా తిరిగారు. ఆనాటి మిత్రులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. అనంతరం సిద్ధాంతం లాకులు వద్ద సహపంక్తి భోజనాలు చేశారు.

అద్దేపల్లి చిరస్మరణీయులు

పాలకొల్లు టౌన్, జనవరి 6: స్వాతంత్ర్య సమరయోధులు, మునిపల్ మాజీ చైర్మన్ దివంగత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి చిరస్మరణీయలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. అద్దేపల్లివారిసత్రం ప్రాంగణంలో శనివారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏడాది పాటు ప్రతీనెలా జరిగే అద్దేపల్లి సత్యనారాయణమూర్తి జయంతి వేడుకల ప్రారంభ సభకు ఆయన అధ్యక్షత వహించారు. ముందుగా రక్తదాన శిబిరం నిర్వహి ంచారు. అద్దేపల్లి కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహ న్‌తో కలిసి పూలమాలలు వేశారు. మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ బాబ్జి, బంగారు ఉషారాణి, అద్దేపల్లి మనవడు మోహన్‌దాస్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

